# జిల్లా పంచాయతి అధికారి కార్యాలయం, మహబూబాబాద్

ఆర్.సి.నెం.414/2018/ఎ2-2 తేది. 13.01.2021.

విషయం:- మహబూబాబాద్ జిల్లా- ప్లేన్ ఏరియా జూనియర్ పంచాయతి కార్యదర్శులు – నవంబర్ 2018 లో పరీక్షకు హాజరయి డిసెంబర్ 2018 లో పబ్లిష్ చేసిన ఫలితాలలో ర్యాంకు పొందిన వారు మాత్రమే - ఆసక్తి గల అభ్యర్థులు - రోస్టర్ ప్రకారం ఇక ముందు ఏర్పడు ఖాళీల భర్తీ గురించి – జిల్లా వెబ్ సైట్ నందలి గూగూల్ షీట్ (Google Sheet)దరఖాస్తు అప్ లోడ్ చేయుట & మెరిట్ జాబితా ప్రదర్శించుట (Display) - అభ్యంతరాలు ఏవేని సమర్పణ (అప్ లోడ్)- గురించి.

సందర్భము :- శ్రీయుత అడిషనల్ కలెక్టర్ (ఎల్.బి), మహబూబాబాద్ గారి నోట్ ఫైల్ ఆమోదం తేది.12.01.2021.

* * *

పై విషయమును అనుసరించి, మహబూబాబాద్ జిల్లాలో ఇక ముందు వివిధ కారణాల వలన ప్లేన్ ఏరియా (Non-Agency) గ్రామ పంచాయతిలలో ఏర్పడు జూనియర్ పంచాయతి కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయుటకు గాను,

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం గురించి, నవంబర్ 2018 లో పరిక్ష నిర్వహించి, డిసెంబర్ 2018 లో ఫలితాలు ప్రకటించిన వారిలో, ఇప్పటి వరకు పూర్తయిన రోస్టర్ (నెం.369) ప్రకారం అభ్యర్థుల జాబితా మరియు అన్ని క్యాటగిరిల మెరిట్ లిస్టు వెబ్ సైట్ నందు పొందుపరచనైనది.

అట్టి మెరిట్ జాబితా నందు పేరు గల అభ్యర్థులు జూనియర్ పంచాయతి కార్యదర్శుల (ప్లేన్ ఏరియా) నియామకం గురించి ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి వివరములను & సర్టిఫికెట్స్, గూగూల్ షీట్ (Google Sheet) నందు తేది.18.01.2021 (సోమ వారం) సాయంత్రం 5-00 గంటలలోగా నమోదు చెసుకొనగలరు.

ఇందు (గూగూల్ షీట్ (Google Sheet)) నమోదు చేసుకున్న వారిచే తుది జాబితా తయారు చేయబడును. అట్టి జాబితా యందలి పేర్లు మాత్రమే, రోస్టర్ ప్రకారం ఏర్పడబోవు ఖాళీల భర్తీనకు పరిశీలించబడును. ఇట్టి విషయములో తదుపరి ఎటువంటి ధరఖాస్తులు స్వీకరించబడవు మరియు ఏవిధమైన అభ్యంతరాలు స్వీకరించబడవు. కావున తమ పేర్లు నమోదు కోసం సంబందిత సర్టిఫికెట్స్ జతపరచగలరు.

మరియు వెబ్ సైట్ లో ప్రదర్శించిన మెరిట్ జాబితాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల తేది.18.01.2021 సాయంత్రం 5-00 గంటలలోగా జిల్లా వెబ్ సైట్ నందు పెట్టిన గూగుల్ షీట్ (Google Sheet) ద్వారా తెలుపగలరు.

జిల్లా పంచాయతి అధికారి,
మహబూబాబాద్.

దీనిప్రతి ఇ.డి.యం., ఎన్.ఐ.సి.గారికి ఇస్తూ జిల్లా వెబ్ సైట్ నందు ప్రచూరిం చుటకు కోరనైనది.

దీనిప్రతి శ్రీయుత జిల్లా పౌరసంబంధాల అధికారి, మహబూబాబాద్ గారికి ఇస్తూ పత్రికలలో ప్రచూరించుటకు కోరనైనది.

దీనిప్రతి శ్రీయుత అడిషనల్ కలెక్టర్(ఎల్.బి.), మహబూబాబాద్ గారికి సమర్పించనైనది.

దీనిప్రతి శ్రీయుత జిల్లా కలెక్టర్, మహబూబాబాద్ గారికి సమర్పించనైనది.